తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
27 ఫిబ్రవరి 2025
పేజీలు : 08



# హరహర మహాదేవ శంభో శంకర





శివనామ స్మరణలో భక్తులు

- స్వామివారికి అభిషేకాలతో భక్తుల తన్మయత్వం
- ఉపవాసాలు జాగరణలు
- పలు శైవ క్షేత్రాల వద్ద భక్తుల సందడి
- వైభవంగా మహాశివరాత్రి వేడుకలు

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** ఓం హర హర మహాదేవ శంభో శంకర.. ఓం నమశ్శివాయ అంటూ భక్తుల నామస్మరణలో వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాలలో మారిమోగాయి.మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఉదయం నుండే వరంగల్ ఉమ్మడి జిల్లాలోని దేవాలయాల వద్ద భక్తులు బారులు తీరారు.ఆయా దేవాలయాల్లో స్వామివారికి అభిషేకాలుచేసితమభక్తినిచాటుకున్నారు.అంతే కాకుండా ఉపవాసాలు జాగరణలతో తమ భక్తిని చాటుకున్నారు.ప్రధానంగా వరంగల్ ట్రైసిటీస్ లోని వేయి స్తంభాల దేవాలయం, సిద్దేశ్వరాలయం, మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం, కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం, వరంగల్ బట్టల బజార్లోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, దుర్గేశ్వర స్వామి దేవాలయం, కోటిలింగాల దేవాలయం, ఆకారపు నరసింహ స్వామి దేవాలయం, భోగేశ్వరాలయం, కిలా వరంగల్ లోని శంభుని గుడి, కరీమాబాదులోని బొమ్మల గుడి, ఉరుసు లోని శివాంజనేయ స్వామి దేవాలయం, రంగసాయిపేటలోని భవాని శంకర స్వామి దేవాలయం, వడ్లవాడలోని రామలింగేశ్వర ఆలయంతో పాటు మిగతా 2లో..

## శివ నామస్మరణంతో మార్మోగిన సోమన్న ఆలయం

- భక్తులతో కిక్కిరిసిన సోమన్న ఆలయం
- సోమన్న ఆలయానికి వీఐపీల తాకిడి





పాలకుర్తి ఫిబ్రవరి 26(జనంసాక్షి) హరి హర క్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేడుకలు బుధవారం అత్యంత వైభవంగా జరిగాయి. హరి హర మహాదేవ శంభో శంకరా అంటూ భక్తులు తమ ఇష్టదైవమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొని తన్మయత్నం చెందారు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని నలుమూలల నుండి భక్తులు ఆలయానికి తరలివచ్చి గుట్ట సమీపాన స్నాన ఘట్టాల వద్ద పుణ్యస్నానాలు ఆచరించి, తడి బట్టలతోనే మెట్ల గుండా, ఘాట్ రోడ్డు మార్గం గుండా క్యూలైన్లో భక్తులు కాలినడకన వెళ్తూ శివనామ స్మరణతో ఆలయ ప్రాంగణం, పరిసరాలు మార్మోగాయి. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు జాగరణ చేస్తుండడంతో అత్యధిక సంఖ్యలో తరలివచ్చారు. దేవస్థానం ఆధ్వర్యంలో వికలాంగులు, వృద్ధులు స్వామివారిని దర్శనం చేసుకోనందుకు మూడు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. వివిధ కళాశాలల విద్యారులు ఆలయంలో వాలంటీర్లుగా విధులు నిర్వహించారు. ఆలయ పరిసర ప్రాంతంలో పారిశుధ్య పనులను ఆ శాఖ అధికారులు పర్యవేక్షించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జనగాం డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ హహేందర్ రెడ్డి, నేతృత్వంలో సుమారు 100 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తును నియమించారు.

### సోమన్న ఆలయానికి వీఐపీల తాకిడి

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి వేర్వేరుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో అధికారులు, పూజారులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో జనగామ డీపీవో స్వరూప డి ఆర్ డి ఓ పీడీ వసంత, స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డీఎస్. వెంకన్న తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు ఆలయ మిగతా 2లో..

## నిర్మల్‌లో భక్తులతో కిటకెటలాడిన శైవక్షేత్రాలు



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి26 (జనంసాక్షి) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం నిర్మల్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని శైవ క్షేత్రాలు శంభో శంకర హార హర మహాదేవ అంటూ భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని ఓం కారేశ్వరాలయం, శివకోటి ఆలయం, కాల్వగడ్డ శివాలయం, నగరేశ్వరవాడలోని శివాలయంతో పాటు బురుగుపల్లి రాజరాజేశ్వ రాలయం, కదిలే పాపేశ్వర లయం, కాల్వ నరసింహ ఆలయం, బాబాపూర్ రాజేశ్వరల యం, కుంటాల సోమేశ్వరలయలకు ఉదయం 5.00గంటల నుండి భక్తులు పోటెత్తారు. ఆయా ఆలయాల్లో వేదం పండితులు పాలాభిషేకం, రుద్రాభిషేకం, హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు శివునికి ఇష్టమైన పూలు పత్తిరి పెట్టి ,పండ్లు ఫలాలు సమర్పించారు. రాత్రంతా భక్తులు జాగరణ చేస్తూ , భజన బృందాలు భజన కార్యక్రమాలు చేశారు. ఆలయ కమిటీల ఆద్వర్యంలో మందిరాలకు విద్యుత్ దీపాలతో అలంకరణ చేపట్టారు. కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి, డిసిసి అధ్యక్షులు కె, శ్రీహరి రావు,తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా మందిరాల వద్ద ఎలాంటి ఇబ్బందులు, సంఘటనలు జరుగ కుండా ఉండేందుకు పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.

# పర్వతాల శివాలయం సన్నిధిలో దయన్న

**పర్వతగిరి, ఫిబ్రవరి 26 ( జనం సాక్షి ) :** పర్వతగిరి మండల కేంద్రంలోని పర్వతాల శివాలయం దేవస్థానంలోలి శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యక పూజలు మాజీ మంత్రి వర్యులు - ఎర్రబెల్లి దయాకర్ రావు చేసినారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు లకు దేవస్థానం పూజారి హర్ష వర్ధన్,పూజారులు, దేవస్థానం పర్యవేక్షణ కమిటీ సభ్యులు చీదురు వేణుగోపాల్, చింతపట్ల సోమేశ్వర్ రావు, చింతకుట్ల సోమేశ్వర్, మాడుగుల రాజు, చింతల శ్రీనివాస్, ఆడెపు జనార్ధన్, దేవేందర్ మరియు సభ్యులు అందరు పర్వతాల శివాలయం లో స్వాగతం పలికి పూజలు చేసారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పర్వతాలశివాలయందేవాలయానికి పెద్ద చరిత్ర ఉంది,



దేవాలయాన్ని ఎవరు పట్టించుకోలేదు కేసిఆర్ హయాంలో దేవాలయానికి ఎర్రబెల్లి రాంమోహన్ రావు సహకారంతో పూర్వ వైభవన్ని తీసుకచ్చంసోమనాధుని విగ్రహ ప్రతిష్ఠ చేసాం ఏడు కోట్లతో దేవాలయాన్ని అద్భుతంగా తీర్చి దిద్దామన్నారు. పర్వతాల శివాలయం దేవస్థానంలో అభివృద్ధి చేయవాల్సింది ఇంకా ఉంది కాకతీయ రాజులు కవులు, కళాకారులు పుట్టిన నేల,చరిత్ర ఉందని అన్నారు. ఉదయం తహసీల్దార్ టీ. వెంకట స్వామి, ఎంపీడీఓ మాలోతు శంకర్ నాయక్, ఎస్ఐ భోగం ప్రవీణ్ పర్వతాల శివాలయం లో శివుని కి పూజలు చేసి దర్శనం చేసుకున్నారు.

ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు కొల్లూరు రవీందర్,కరిమిళ్ల దుర్గారావు, బద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సిద్దేశ్వర స్వామికి రూపిక మొక్కులు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్ మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం తన సతీమణి రాణి, కుమారుడు శ్రేయాస్, కూతురు లక్కీతో కలిసి శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

## ఘనంగా అమ్మవారికి పంచామృత అభిషేకం

**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 26 , (జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ కనకదుర్గ మాత ఆలయంలో బుధవారం రోజున అమ్మవారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం, అర్చన, హారతి, మొదలగు ప్రత్యేక పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, ఆలయ నిర్వాహకులు పండుగ రాజేశ్వర్, పండుగ బుచ్చయ్య,అభిషేకం దాత పండుగ సాంబరాజు- రమ్యకృష్ణ దంపతులు, భక్తులు పండుగ ఉప్పలయ్య, రాజశేఖర్,నారాబోయిన గోపాల్, అక్కెన పల్లి రాములు, పాల్గొన్నారు.



# బుగ్గలో బాయిజమ్మ అన్నదానం

- పండ్లు, తాగునీటి పంపిణీ
- బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26, (జనంసాక్షి ) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి ప్రాంత ప్రసిద్ధ బుగ్గ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వద్ద బుధవారం బాయిజమ్మ సాయి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు పిల్లి పద్మావతి ప్రభాకర్, ముదాం వెంకటేష్, కోలా గోపాల్, లక్కీ, ట్రస్ట్ వ్యవస్థాపకుల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పాటు అశేషంగా తరలివచ్చిన భక్తజనులకు పండ్ల పంపిణీ, తాగునీటిని అందజేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేయడంతో పాటు పండ్ల పంపిణీ, తాగునీరు అందజేయడం పట్ల భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.



**అన్నదానం చేద్దాం రండి**

ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం - అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు, జేరిపోతుల చంద్రకళ, దుర్గం మారుతీ, డి మధుకర్ సేవకులు పోతరాజుల తిరుపతి, కాడపాక మహేందర్, బానోత్ నవీన్, కోలా గోపాలం, గీతా, అబ్బు బాకర్ సిద్దిక్, బాణోత్ హేమంత్, మెరుగు ఇందు, ఉరడి శివ, దాతలు తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# పుణ్యక్షేత్రం దర్శించుకున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్

**జనగామ ప్రతినిధి, ఫిబ్రవరి 26(జనంసాక్షి ):** మహా శివరాత్రి సందర్భంగా జనగామ మండలం చిటకోడూరు గ్రామంలో ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహా శివుని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ నాయకులు, పూజారులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ నీ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జనగామ మండల ముఖ్య నాయకులు



ఓరుగంటి నర్సిం హులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుడు వెంకటేష్, నాయకులు సింగరి ప్రశాంత్ ప్రదీప్,రాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు బనుక ప్రభాకర్,రవి కుమార్, పత్తి ప్రకాష్,క్రాంతి,రాజు, ఆర్వీంద్,రాజేష్ తదతరులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వరునికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూజలు

**బచ్చన్నపేట ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామంలోని కొడవటూర్ గుట్ట శ్రీ స్వయంభు సిద్దేశ్వర స్వామిని మహాశివరాత్రి సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బిర్లా ఐలయ్య స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజలు పిల్లాపాపలతో పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ శివుని కోరుకున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఆలయ కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి.కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి. చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేతా వెంకన్న. జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్. పాలకమండలి సభ్యులు సూత్రమే రామకృష్ణ. వల్లాల సత్యనారాయణ. పెల్లిమెలా వెంకటేష్. నిమ్మ కరుణాకర్ రెడ్డి. కసిరెడ్డి శ్రీనివాస్



రెడ్డి. మాజీ సర్పంచ్ గిద్దల రమేష్. మల్యాల అఖిల్ మాల. చెవుల రాజేష్. బొట్టు గణేష్ తదితరులు ఉన్నారు

# హర హర మహాదేవ.. శంభో శంకర

పెద్ద కోర్పోల్లోని శివాలయం, కొండపర్తి వద్ద గల పనికల రామప్ప దేవాలయం, అయినవోలు మల్లికార్జున స్వామి దేవాలయం మొదలైన దేవాలయాల వద్ద భక్తులు సందడి చేశారు స్వామివారికి నవరసాలతో అభిషేకాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు అయితే ఆయా దేవాలయాల వద్ద బారులు తీరిన భక్తులతో పాటు స్వామివారిని దర్శనం చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఉండేందుకు దేవాదాయ ధర్మాదాయ శాఖ తో పాటు పోలీసులు ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూశారు వైద్యారోగ్య శాఖ వారు మున్సిపల్ శాఖ వారు ఇతర సంబంధిత శాఖల అధికారులు తగిన సేవలు అందించారు. అంతేకాకుండా వివిధ కళాశాలలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా తమ సేవలు అందించారు.

## శివ నామస్మరణంతో మార్మోగిన సోమన్న ఆలయం

ఈవో మోహన్బాబు, అగ్రోబ్ల్యుఎస్ అధికారులు సంధ్య, ప్రశాంతి తదితరులున్నారు.

**ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం**

పాలకుర్తిలో శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తమ స్వంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టారు.

## భక్తుల పుణ్యస్నానాలు



**దస్తూరాబాద్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని రాంపూర్ గ్రామ సమీపాన గల గోదావరి నది వద్ద బుధవారం భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని తెలిపారు. శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో స్నానాలు ఆచరించి దగ్గరలో గల గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశామని భక్తులు తెలిపారు. రాంపూర్ గ్రామ మత్సకారులు వారి సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా ఉండాలని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## ఘనంగా శివ పార్వతుల కల్యాణం

**దస్తూరాబాద్ ఫిబ్రవరి 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వర స్వామి ఆలయం లో బుధవారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా శివ పార్వతుల కల్యాణం నిర్వహించామని ఆలయ అర్చకుడు రాజేష్ పంతులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కళ్యాణం మహోత్సవం కు ముందు శివ పార్వతులకు పట్టు వస్త్రాలు తీసుకుని వచ్చామని తెలిపారు. అనంతరం స్వామికి రుద్రాభిషేకం చేసి, పట్టు వస్త్రాలతో అలంకరించామని తెలిపారు. అనంతరం శివ పార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బహుజన ముద్దుబిడ్డ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ గెలుపు ఖాయం

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్



**భీమదేవరపల్లి:ఫిబ్రవరి 26(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో నేడు జరుగుతున్న ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్ పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో బుధవారం ఆయన మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలతో పోటీ పడుతున్న ప్రసన్న హరికృష్ణ ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన ఒక కామన్ మ్యాన్, విద్యావంతుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసన్న హరికృష్ణ తన ఉద్యోగ జీవితం ఇంకా 19 సంవత్సరాలు ఉండగా,ఈ రాష్ట్రంలోని బహుజనులను అణగదొక్కుతున్నటువంటి పరిస్థితులను చూసి రాజ్యాధికారం ద్వారా మన అడ్డడుగు బహుజన వర్గానికి న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో,తన పదవికి రాజీనామా చేసి పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థిగా బరిలో నిలిచాడన్నారు. డాక్టర్ ప్రసన్నహరి కృష్ణను శాసన మండలికి పంపించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి ఉంటే ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల్లో మేధావులు లేరా,, మరి ఎందుకు రెడ్డి సామాజిక వర్గానికి టికెట్లు ఇస్తున్నారన్నారు. ఇంకెన్నాళ్లు మా ఓట్లు వేసుకొని మీరు అధికారంలో ఉంటారని ప్రశ్నించారు.రోజులు మారినాయి కచ్చితంగా ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీ ల నుండి బరిలో ఉన్న నాయకులకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. విద్యావంతుడు,జ్ఞానవంతుడు డాక్టర్ ప్రసన్న హరికృష్ణను గెలిపించుకోవడం అందరి బాధ్యత అన్నారు.నేడు పోలింగ్ బూత్ మొదలవగానే అందరూ పోలింగ్ బూతులకు వెళ్లి,,సీరియల్ నెంబర్ (3)పై మొదటి ప్రాధాన్యత ఓటు(1) వేసి భారీ మెజార్టీ గెలిపించాలని కోరారు.



# పిఏసీఎస్ ఆధ్వర్యంలో ఉచిత చలివేంద్రం

**మహదేవపూర్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి సందర్భముగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యంకోసం శుద్ధజలం త్రాగునీరు చలివేంద్రాన్ని బుధవారం రోజున సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు. దేవస్థానం మాజీ డైరెక్టర్ మే గాని అశోకు ఎస్సీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లేతకారి రాజబాబు. సీనియర్ నాయకులు గందేసిరి మధుసూదన్ పాల్గొన్నారు.

# నేడు జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారి ఫణి కుమార్...
- చెన్నారావుపేటలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు...



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):** వరంగల్-నల్గొండ-ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారి, చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ బుధవారం తెలిపారు. నేడు గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 37వ నెంబర్ గల 1 పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 59 మంది ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోను ఉన్నారని ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# వంగర శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం

- గ్రామాల్లో తాగు నీటికి
- ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి..
- మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 26(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్,పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్ రావు పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. మహా శివరాత్రి పర్వదినాన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంచి సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో రైతులు మొత్తం వ్యవస్థ అంతా సంతోషంగా ఉండలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా ఎన్నికల కోడ్ ఉంది. అధికారులు బాధ్యత తీసుకొని తాగు సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. వేసవి కాలంలో గ్రౌండ్ వాటర్ పడిపోయినప్పుడు కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క ఎన్ని నిధులు అయినా ఇస్తామని చెప్పారు. గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి అధికారులకు చెప్పారు. కోడ్ ఐపోగానే ప్రత్యక్షంగా గ్రామాలను సందర్శిస్తం గ్రామాల్లో తాగు సాగు నీటికి ఇబ్బంది వస్తె జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల దృష్టికి మా స్థానిక నాయకులు తీసుకోవాలి శివరాత్రి పుట అందరూ బాగుండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా.పీవీ మనోహర్ రావు,పీవీ మధున మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప, ఆధారి రవీందర్,మాడుగుల ఎర్రా,బొజ్జపూరి అశోక్ ముఖర్జీ,ఏసీపీ తిరుమల్,సీఐ పులి రమేష్,వంగర ఎస్సై దివ్య,ములకనూరు ఎస్సై సంద్రు సాయిబాబు,ఉన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

- మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):** మహాశివరాత్రి వేడుకలను గ్రామాలలోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. బుధవారం శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేక సామూహిక అభిషేక పూజా కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం భక్తులు ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. సాయంత్రం వేళలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పలు సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. భక్తుల రాకతో శ్రీ సిద్దేశ్వరాలయం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చిట్యాల ఫిబ్రవరి 26 (జనం సాక్షి)** మండలంలోని వెంచరామి గ్రామా నికి చెందిన దాసరి రక్షిత్ కుమార్ (18) చికిత్స పొందుతూ ఈనెల 25 సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గత నెల 27న మృతుని తల్లిదండ్రులకు గొడవ జరిగింది . ఈ క్రమంలో మృతుడు దాసరి రక్షిత్ కుమార్ బయటికి వెళ్లి మద్యం తాగిరాగా తండ్రి మందలించారు. ఆవేశంతో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. వెంటనే కుటుంబ సభ్యులు చిట్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి మెరుగైన వైద్యం కోసం వివిధ ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. మృతుని తండ్రి దాసరి యుగేందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఝాన్సి రెడ్డి



**పాలకుర్తి, ఫిబ్రవరి 26, (జనంసాక్షి) :** మహాశివరాత్రి సందర్భంగా పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభు, శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆవరణలో కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాలు, పట్టణాల నుండి వచ్చే ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఝాన్సీ రెడ్డి ప్రారంభించి, భక్తులు, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తుల మధ్య సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మనం అందరికి అన్నదానం చేయడం ఒక గొప్ప సంప్రదాయమని, భక్తులకు ఆహారం అందించడం,వారి కష్టాలను తీర్చడం మన బాధ్యతని,శివరాత్రి రోజు ఒక పుణ్య కార్యంగా, అందరూ భక్తిశ్రద్ధలతో ఉండాలని, ప్రజలు ప్రతి ఒక్కరికీ సహాయం చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారా యణ,పాలకుర్తి, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగానీ కుమారస్వామి, ధరావత్ సురేష్ నాయక్, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,యువ జన నాయకులు,కార్యకర్తలు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# గో వృషభ రాజు కళ్యాణం

**బచ్చన్నపేట ఫిబ్రవరి 26 ( జనం సాక్షి):** బచ్చన్నపేట పట్టణ శివారు ఎద్దుగూడెంలో జరుగుతున్నటువంటి మహా చండీయాగంలో భాగంగా బుధవారం గో వృషభ రాశి కళ్యాణం జరిగింది. ఈ సందర్భంగా గురు స్వామి ఎద్దు ప్రభాకర్ శర్మ పంతులతో కలిసి మాట్లాడుతూ మంగళవారం మహా చండీయాగం 220 జంట దంపతులు సతి సమేతంగా యాగంలో పాల్గొనగా బుధవారం గో వృషభ రాజు కళ్యాణం ఘనంగా జరిపామన్నారు. లోక కళ్యాణంకోసం శ్రీ సీతారామ కళ్యాణమెంతో ఈ గో వృషభ రాజు కళ్యాణమంతా అని అన్నారు. పిల్లాపాపలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని భక్తులు ఈ పండుగ జరుపుతారని ఈ పండుగ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 25వ తారీఖున జరుపబడుతుందని తెలిపారు



# శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

- భక్తులతో రద్దీగా మారిన శైవక్షేత్రాలు
- గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు





**మంగపేట ఫిబ్రవరి26( జనంసాక్షి) :** మహా శివరాత్రి నేపథ్యంలో మండలంలోని మంగపేట లోని శ్రీ ఉమాచంద్రశేఖర స్వామి, మల్లూరు శంభు లింగేశ్వర స్వామి, రాజుపేట కొండలింగేశ్వర స్వామి గల శైవ క్షేత్రాలు శివనామస్మరణలతో మార్మోగినాయి. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువ జామున నుంచే గోదావరి నదిలో పుణ్య స్నానాలను ఆచరించి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల నుండి భక్తులు శైవక్షేత్రాలకు పెద్ద ఎత్తున తరలిరావడంతో శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా ఆలయ ప్రధాన అర్చకులు విస్సావజ్జల నరేష్ శర్మ, యువన్ శర్మ , కంచిభట్ల మణికంఠ శర్మ ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

## కుందూరు నిర్మలమ్మకు నివాళి



**పెద్దవంగర ఫిబ్రవరి 26(జనం సాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ కుందూరి మదన్మోహన్ రెడ్డి తల్లి కుందూరు నిర్మలమ్మ (85) అనారోగ్యంతో మృతి చెందారు మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్,మార్కెట్ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్ , ముత్యాల పూర్ణచేందర్ మండల ప్రధాన కార్యదర్శి ఒరిగంటి సతీష్,మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల ఎస్ టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్,మండల యూత్ అధ్యక్షులు హరికృష్ణ గౌడ్, బానోత్ వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు రసాల కొమరయ్య,పన్నీరు వేణు మాజీ ఎంపీటీసీ సోమన్న నాయక్, దేవా, సుధాకర్, రమేష్, నరేష్, తదితరులు ఉన్నారు.



## శ్రీ సిద్దేశ్వరాలయంలో మురహరి రవి మొక్కులు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 26(జనం సాక్షి):** మహాశివరాత్రి సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి- హేమలత దంపతులు తమ మనవరాలు శివాన్షితో కలిసి బుధవారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండల ప్రజలు, రైతులు సుఖసంతోషాలు పాడిపంటతో సల్లగా ఉండాలని శివుడిని మొక్కుకున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్లకు బందోబస్తు

**పెద్దవంగర ఫిబ్రవరి 26(జనం సాక్షి )** వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఎస్సై కాంతి కిరణ్ అన్నారు . మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన 51 వ ఎమ్మెల్సీ టీచర్స్ ఎలక్షన్ పోలింగ్ సిబ్బంది బుధవారం సామగ్రితో చేరుకున్నారు. వారికి అన్ని సదుపాయాలు కల్పించి నట్లు ఎస్సై తెలిపారు. నేటి ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎలక్షన్ జరుగుతుందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భూక్య లస్కర్, పోలీస్ సిబ్బంది మోహిన్, సుధాకర్ గౌడ్, సంతోష్, ప్రశాంత్, కుమారస్వామి, మొదలగువారు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- ఉద్యమాల తోనే హక్కులు సాధించు కుందాం



**గంగారం ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ ) గంగారం మండలం చింత గూడెం లో ఏర్పాటు చేసిన సమావేశం లో తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులసం మునేష్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారం కోసం , తుడుందెబ్బ ఆధ్వర్యంలో పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని ఆదివాసీల కు భారత రాజ్యాంగం లో కల్పించిన హక్కులు,చట్టాలు అమలు తో పాటు తుడుందెబ్బ ఉద్యమం ను క్షేత్ర స్థాయి లో బలోపేతం చేయడం కోసం ఆసిఫాబాద్ జిల్లాలో ఏప్రిల్ 7,8,9 తేదీలలో తుడుందెబ్బ రాష్ట్ర మహా సభల నిర్వహన ను కోమరం భీం పోరాట గడ్డ జోడెన్ ఘాట్ లో నిర్వహించడం జరుపతల పెట్టడడం కోసం సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సభలకు జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. తుడుందెబ్బ ని బలోపేతం చేయడానికి జిల్లా మండల నాయకులు కృషిచేయాలని, 1/70, పేసా చట్టం అటవీ హక్కులు చట్టాలను అమలు దిశగా పోరాటలు ఉంటాయని ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు యువత ముఖ్య భూమిక పోషించాలని పిలుపునిచ్చారు సమావేశం లో ఇర్ప పవన్ కుమార్,సాయి చరణ్, శోభన్, రోహిత్,సంజయ్,కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## మహాశివరాత్రి ఉత్సవాలు..



**పెద్దవంగర ఫిబ్రవరి 26(జనం సాక్షి ) :** మండలంలోని ఆయా గ్రామాలలో ఆలయాలలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా మహిళలు ఉదయం నుంచి రాత్రి వరకు భక్తిశ్రద్ధలతో పరమశివుని దర్శించుకున్నారు బుధవారం మండల కేంద్రంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి, ఆలయాలలో చిన్నవంగర గ్రామంలోని నాటి కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయాన్ని దర్శించి స్వామి వారి గుడిలో ఆ పరమశివుని పూజలు కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిపై ఆ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరాం సుధీర్, సంజయ్, రాము, రాజు,గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామివారి మాస కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రవణా నక్షత్రము పురస్కరించుకొని శ్రీ స్వామివారికి సుదర్శన హెూమము అనంతరం మాస కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, కిరణ్మయ దంపతులు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రదాన అర్చకుడు బి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నైనగుళ్ళలో పిఎసిఎస్ చైర్మన్ ప్రత్యేక పూజలు



**మల్హర్,ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని కొయ్యూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పీవీ నగర్ సమీపంలో ఉన్న శ్రీ మహా రామలింగేశ్వర స్వామి ఆలయంలో బుధవారం రోజున మహాశివరాత్రిని పురస్కరించుకుని జరిగిన శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి తాడిచెర్ల పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య హాజరై ప్రత్యక పూజలు నిర్వహించారు.

# శివాలయాల్లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



**స్టేషన్ ఘన్పూర్, ఫిబ్రవరి 26 , (జనం సాక్షి) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని డివిజ న్ కేంద్రంతో పాటు అన్ని గ్రామలలో గల శివాలయాల లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆల యాలలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు జాగారాలు ఉన్నారు. శివాలయలలో అర్చకులు శివ పార్వతుల కళ్యాణ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి సంద ర్భంగా మండలంలోని ఇప్పగూడెం లోని నాగులమ్మ గుడివద్ద మహా శివునికి అభిషేకం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కె ట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు,మాజీఎంపీటీసీ తోట లత, వెంకన్న, మాజీ సమ్మక్క సారక్క కమిటీ చైర్మన్ మందపురం ఎల్ల గౌడ్, చట్ల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని తాటికొండ గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజ నిర్వహించి, అభిషేకంలో పాల్గొన్నారు. రాత్రి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అర్చకుడు జీడి కంతి వరుణాచార్యులు, శివా లయ అర్చకుడు రవి, ఆలయ చైర్మన్ బేతి రత్నాకర్ రెడ్డి, రాజిరెడ్డి, పోకల నారాయణ, మధుసూదన్ రెడ్డి, కీసర రాంరెడ్డి,ఐలోని సుధాకర్, మహేందర్, సత్తి రెడ్డి, సుదర్శన్, శంకర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డివిజన్ కేంద్రంలోని ఆలయాల్లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజ లు నిర్వహించి అభిషేకంలో పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా భక్తులకు సేవలు



**వరంగల్ ఈస్ట్, ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ములుగు కీర్తన గుల్లోన్స్ వారి ఆధ్వర్యంలో బుధవారం చారిత్రక శ్రీ రామప్ప దేవాలయం సమీపం లో వందలాది మంది భక్తులకు సేవలు అందించారు.ఇందులో భాగంగా భక్తులకు పండ్లు మిఠాయిలు పంచారు.అదేవిధంగా తాగునీటి సౌకర్యాన్ని కూడా కలిగించారు.దైవ సన్నిధిలో తమ సంస్థ ద్వారా సేవలందించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కిరణ్ తో పాటు పలువురు సంస్థకు సంబంధించిన వారు పాల్గొన్నారు.

# కమనీయం... శివ పార్వతుల కళ్యాణం...

- ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్





పాలకుర్తి, ఫిబ్రవరి 26(జనంసాక్షి) సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరుపున డీసీపీ రాజమహేంద్ర నాయక్ తో కలిసి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు మేళ తాళాలతో తీసుకొచ్చారు. పండితులు తాటిపాముల నర్సింహమూర్తి శర్మ నేతృత్వంలో వేద మంత్రోచ్చరణల నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగాణంలోని కళ్యాణ మండపం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. కళ్యాణ మహోత్సవం రాత్రి 8. 30 గంటలకు ప్రారంభం కాగా వేద మంత్రాల నడుమ నేత్ర పర్వంగా సాగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న 130 మంది దంపతులు పాల్గొన్నారు, దంపతులందరికి ఆలయ సిబ్బంది కంకణాలను, స్వామి వారి శేష వస్త్రాలు పంపిణీ చేశారు. శివ పార్వతుల కళ్యాణం సుమారు రెండు గంటల పాటు నిరంతరంగా నేతృత్వంలో మంత్రోచ్చరణల నడుమ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగాణంలోని కళ్యాణ మండపం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. 8.30 గంటలకు ప్రారంభం కాగా వేధ మంత్రాల నడుమ కళ్యాణోత్సవం నేత్ర పర్వంగా సాగింది. కొనసాగింది. వివిధ జిల్లాల నుండి భక్తులు తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని కన్నులారా తిలకించారు. ఈ కార్యక్రమంలో స్టేషనఘన్పూర్ ఆర్డీవో వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, ఈవో మోహన్ బాబు, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య, సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై పవన్ కుమార్, పాల్గొన్నారు.

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

### వేడుకల్లో పాల్గొన్న కాళీ ప్రసాద్ రావు



**పరకాల, ఫిబ్రవరి 26 (జనం సాక్షి):** మహాశివరాత్రి పర్వదినం వురన్కరించుకొని బుధవారం రోజున పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలోని కోటగుళ్ళు త్రికుటాలయం శివాలయం లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు స్వర్ణలత దంపతులు శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ఆ మహా శివుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ అధ్యక్షులు బలవంతుల రాజు, వాడికారి రాజు, అల్లి మహేందర్, పీసాల సాంబయ్య, ఎస్ డి.సర్దార్, కందగట్ల రమేష్, ఎండి.హిమామ్ పాషా, నిమ్మల నాగరాజు, సంగ ఐలయ్య, మత్తె వెంకటేశ్, మారేపల్లి రాజన్న, కీర్తి లక్ష్మణ్ ,మచ్చిక నగేష్ ,తొర్నే రఘు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....

మంగపేట ఫిబ్రవరి 25(జనంసాక్షి) : మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (మండల విద్యాశాఖ అధికారి) పొదెం మేనక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర పాయింట్ల సందర్శించిన ఆర్ఎం

**కాళేశ్వరం, ఫిబ్రవరి 26 (జనం సాక్షి) :** భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం మహాశివరాత్రి జాతర పాయింటును టీ జి ఎస్ ఆర్ టి సి డిప్యూటీ రీజినల్ మేనేజర్ భాను కిరణ్ సందర్శించి మహా శివరాత్రి జాతర ప్రత్యేక విధులు నిర్వహిస్తున్నటువంటి ఆర్టీసీ సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బంది కి సూచనలు అందించారు.ప్రయాణికులకు తగినన్ని బస్సులు ఏర్పాటు చేసినట్టు డిప్యూటీ రీజనల్ మేనేజర్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి డిపో మేనేజర్ ఆమంచి ఇందు మరియు మంథని డిపో మేనేజర్ శ్రవణ్ కుమార్ భూపాలపల్లి డిపో మరియు మంథని డిపో టి జి ఎస్ ఆర్ టి సి సిబ్బంది పాల్గొన్నారు.



# కోటగుళ్ళకు పోటెత్తిన భక్తజనం

- తెల్లవారుజామున ప్రారంభమైన అభిషేకాలు, పూజలు
- గణపేశ్వరునికి నందీశ్వరునికి రుద్రాభిషేకం



**గణపురం, ఫిబ్రవరి 26 ( జనం సాక్షి):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోట గుళ్ళకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి పోటెత్తారు. తెల్లవారుజామున గణపతి పూజ, అఖండ దీపారాధన తోరణ బంధనం కార్యక్రమాన్ని అర్చకులు గంగాధర్, నాగరాజు, శంకర్ లు నిర్వహించారు. అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఓఎస్ డి బోనాల కిషన్ దంపతులు , డి.ఎస్.పి సంపత్ రావు దంపతులు భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, గణపురం ఎస్ఐ రేఖ అశోక్ దంపతులు అభిషేకంలో పాల్గొన్నారు. శివరాత్రి జాగరణ సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

## వైభవోపేతంగా శివపార్వతుల కళ్యాణం



**మల్హర్,ఫిబ్రవరి 27(జనంసాక్షి) :** భూపాలపల్లి-పెద్దపల్లి ఇరు జిల్లాల సరిహద్దులోని తాడిచర్ల-ఖమ్మంపల్లి గ్రామాల మద్యగల మానేరు సమీపంలో ఉన్న కాకతీయుల ప్రాచీన ఆలమైన శ్రీ త్రికూటేశ్వర విశ్వేశ్వర ఆలయంలో బుధవారం శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఇందారపు లక్ష్మీ, చిలుక రాధిక ఆధ్వర్యంలో శివపార్వతుల విగ్రహాలకు ఆలయ అర్చకులు వీరాచారీ వేద మంత్రోచ్ఛరణలతో పంచామృతాభిషేకాలు, జ్యోతి ప్రజ్వలన, రుద్రాభిషేకాలు, కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అత్యంత వైభవోపేతంగా జరిగింది.అలాగే మండల పరది లోని నైనా గుళ్ళు, తాడి చర్ల, పెద్దతుండ్ల, పలు గ్రామాల ఆలయాలలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవము వైభవంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆ అది దంపతుల కల్యాణమహోత్సవానికి హాజరై తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి తన్మయత్వం చెందారు.

# భక్తులతో కిటకిటలాడిన రామప్ప దేవాలయం

- శివయ్యకు నిలువెత్తు అభిషేకాలు......
- శివనామస్మరణతో మార్మోగిన రామప్ప దేవాలయం....



**ములుగు బ్యూరో,ఫిబ్రవరి26(జనం సాక్షి):** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని యునెస్కో గుర్తింపు పొందిన వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్పలో కొలువు దీరిన శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద అధికారులు భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు.శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి.పరమ శివునికి ఇష్టమైన రోజుగా చెప్పుకునే మహాశివరాత్రి రోజున ఇష్ట దైవాన్ని దర్శించుకునేందుకు తెల్లవారు జామునుంచే శివుని దర్శనం కోసం భక్తులు క్యూగట్టారు.రామప్ప దేవాలయం లో భక్తులతో కిటకిటలాడాయి. రామలింగేశ్వర స్వామికి భక్తులు అభిషేకాలు, మొక్కలు, కానుకలు సమర్పించారు.జాతరను పురస్కరించుకొని ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా ప్రత్యేక పారిశుద్ధ కార్మికులను ఏర్పాటు చేయడం జరిగింది.నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు.ఈ జాతర లో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పటు చేయడం జరిగింది.మూడు రోజులలో 24 గంటల పాటు వైద్య సిబ్బంది వైద్య సేవలు అందిస్తారని, జాగారం చేసే భక్తుల కోసం రామప్ప పరిసర ప్రాంతాలలో ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేయడం జరిగింది. సాయంకాలం ఐదు గంటల అనంతరం రామప్ప కట్ట పైకి ఎవర్ని అనుమతి లేదని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.జాతరకు వచ్చే భక్తుల కోసం వాహనాల పార్కింగ్,మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు స్వచ్ఛమైన మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.

## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటగుళ్లలో చలివేంద్రం ఏర్పాటు



**గణపురం ,ఫిబ్రవరి 26 (జనం సాక్షి ):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలి మారుతి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఎస్ఐ అశోక్ ప్రారంభించారు. జి కార్యక్రమంలో రేగొండ మండల ఇన్చార్జ్ ఆకుల ప్రతాప్, బీజేవైఎం నాయకులు మంద మహేష్ కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.